
ప్రజల మాట ప్రగతి బాట

# ఆసిఫాబాద్ నియోజకవర్గం





ఆసిఫాబాద్ టౌన్ : దాంపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్



వాంకిడి: ఏనాగోందిలో ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ ముండే విమలాబాయి



కెరమెరి: కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన రాథోడ్ శేషరావ్

## బీఆర్ఎస్‌లో చేరిన శేషరావ్

కెరమెరి, నవంబర్ 17: కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న అనార్‌పల్లి సర్పంచ్ రాథోడ్ శేషరావ్ శుక్రవారం మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ టికెట్‌ల అమ్మకం పార్టీ అని కాంగ్రెస్‌లో పని చేసే నాయకులకు గుర్తింపు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆది నుంచి పని చేసే నాయకులను విస్మరించి కాంగ్రెస్ డబ్బుల వ్యాపారం చేస్తోందని ఆరోపించారు. ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, అందుకే బీఆర్ఎస్‌లో చేరిన్నట్లు ఆయన ప్రకటించారు.

# ఆదివాసీ బిడ్డను ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో పలువురి చేరిక
- గ్రామాల్లో కొనసాగుతున్న ప్రచారం



నార్నూర్ : మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి

నార్నూర్, నవంబర్17: ఆదివాసీ బిడ్డను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి కోరారు. శుక్రవారం గాదిగూడ మండలంతో పాటు లోకారి, పర్సువాడ, సారుగూడ, అర్జుని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఇతర పార్టీల మోసపూరిత మాటలు నమ్మొద్దని ప్రజలకు సూచించారు.కార్యక్రమంలో ఎంపీపీ ఆడ చంద్రకళ, రాజేశ్వర్, వైస్ఎంపీపీ యోగేశ్, మండలాధ్యక్షుడు పూసం బాదిరావు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

**● పథకాలకు ఆకర్షితులయ్యే చేరికలు**

రెబ్బెన, నవంబర్ 17: తెలంగాణ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులయ్యే బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. గోలేటి గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు సంగం శంకర్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది బీఆర్ఎస్ చేరగా వారందరికీ కోవలక్ష్మి కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని స్పష్టం చేశారు. తెలంగాణ సర్కారు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, బీఆర్ఎస్ గెలిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, మాజీ జడ్పీటీసీ పల్లె ప్రకాశ్‌రావు, బీఆర్ఎస్ రెబ్బెన మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ డైరక్టర్ కడతల మల్లయ్య ఉన్నారు.

**● రెబ్బెన మండలంలో బీఆర్ఎస్ ప్రచారం**

రెబ్బెన మండలంలొని పలు గ్రామాల్లో శుక్రవారం ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మోజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని గెలిపించాలని, తెలంగాణ సర్కారు చేసిన అభివృద్ధి పనులు, గెలిచిన తర్వాత చేసే సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పిస్తూ ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

**● కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

వాంకిడి, నవంబర్17 : ఆసిఫాబాద్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని భారీమెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ ముండే విమలాబాయి ప్రజలను కోరారు. మండలంలోని ఏనాగొంది గ్రామంలో బీఆర్ఎస్ మండల యు వ నాయకుడు దీపక్ ముండే, పార్టీ కర్యకర్తలతో కలిసి ఆమె గడపగడపకూ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకా లు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరి స్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటు అభ్యర్థిం చారు. అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిను భారీ మెజార్టీతో గెలిపించాలని బంబార సర్పంచ్ సయ్యా ద్ అయ్యూబ్ గొండు కోసార గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. కార్య క్రమంలో మారుతి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కోట్నాక నేపాజి, మాజీ ఎంపీటీసీ వినోద్, కృష్ణాజి, శైలేష్, సోయం గోపాల్, అశోక్ ,పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**● జోరుగా బీఆర్ఎస్ ప్రచారం..**

ఆసిఫాబాద్ టౌన్ , నవంబర్ 17: ఆసిఫాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు జిల్లా కేం ద్రంలోని పలు కాలనీల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.మైనార్టీనాయకులు ఎన్‌జీవోస్‌కాలనీలో ప్రచారం నిర్వహించగా, రాజీవ్‌నగర్ మహిళా కార్య కర్తలు సందీప్‌నగర్‌లో ప్రచారం నిర్వహించి మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు.

**● దంపూర్‌లో ఎంపీపీ ఇంటింటా ప్రచారం**

ఆసిఫాబాద్ మండలంలోని దంపూర్, పహాడి బండ, డోర్లి గ్రామాల్లో ఉదయం ఆసిఫాబాద్ ఎంపీపీ అరిగేలా మల్లికార్జున్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉయిక శంకర్, సర్పంచ్ దినకర్, మాజీ సర్పంచ్ రాంషా, గ్రామ పటేల్‌లు, బీఆర్ఎస్ నాయకులు శంకర్, షారఫొద్దీన్, రేణు సంతోశ్, తదితరులు ఉన్నారు.

**● జైనూర్ మండలంలో..**

జైనూర్, నవంబర్ 17: మండలంలోని వివిధ కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని గెలిపించాలని గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్‌లాల్, సర్పంచ్ మెస్రం పార్వతీ లక్ష్మణ్, ఉపసర్పంచ్ అబ్బు, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు మడవి భీంరావ్, సహకార చైర్మన్ కోడప హన్నుపటేల్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కుమ్ర భగవంతరావు,ఎంపీటీసీ ఆత్రం జుగాది రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మెస్రం అంబాజీరావ్,లచ్చుపటేల్, సతీశ్ ముండే,నాగనాథ్ పవన్ జన్నావార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**● బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి..**

లింగాపూర్, నవంబర్ 17 : బీఆర్ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎంపీపీ అడె సవిత, వైస్ఎంపీపీ అడె ఆత్మరాం పేర్కొన్నారు. మండలంలోని కిమనాయక్‌తండా, మాన్కుగూడ, కన్నేపల్లి, సోలర్‌గూడ, నాగుగూడ తదితర గ్రామాల్లో మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు, మ్యానిఫెస్టోను వివరిస్తూ గడపగడపకూ జోరుగా ప్రచారం నిర్వహించారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మోసపూరిత వాగ్దాలను నమ్మొద్దన్నారు. గత 60ఏళ్లుగా పరిపాలించిన ప్రభుత్వాలు గ్రామాలను ఏనాడు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ఏర్పడ్డాకే సీఎం కేసీఆర్ అనేక రకాల మౌలిక సదుపాయాలు కల్పించారని గ్రామస్తులకు వివరించారు. మరింత అభివృద్ధి సాధించాలంటే కారు గుర్తుకే ఓటువేసి కోవ లక్ష్మిని అధిక మెజార్టీతో గెలింపించాలని ఓటర్లను కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆత్రం అనిల్ కుమార్, నాయకులు జాదవ్ రమేశ్, వినోద్ కుమార్, అడె రవి, కైలాస్‌లతో పాటు ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



లింగాపూర్ : కిమనాయక్ తండాలో ఓటర్లకు ప్రచార గోడ ప్రతులను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**● కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి**

తిర్యాణి,నవంబర్17 :ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్ కోరారు. మండలంలోని చోపిడి, చందుగుడ, తోయగూడ, సల్పాల్‌గూడ, మోయిందా, దానాపూర్, కొర్లోంక, లక్ష్మిపూర్ తదితర గ్రామాల్లో ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, ఆత్రం యూత్‌ఫోర్స్ జిల్లా అధ్యక్షుడు ఆత్రం వినోద్‌తో కలిసి ప్రభుత్వ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి కోవ లక్ష్మిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారన్నారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో వైస్ఎంపీపీ కోవ పార్వతి, జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, వైస్‌చైర్మన్ చుంచు శ్రీనివాస్, సర్పంచ్‌ల సంఘం జిల్లా, మండలాధ్యక్షుడు మడావి గుణవంతరావు, కుర్సెంగ బాదిరావు, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు బొమ్మగోని శంకర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల శ్రీనివాస్ గౌడ్, దేవాయిగూడ, గిన్నేధరి, కోయతలాండి, చింతపల్లి తదితర గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు ముత్యం రాజయ్య, కాసం రాజయ్య, కిలిశెట్టి శంకరయ్య, హన్మండ్ల శంకరయ్య,ఆకుల సత్తయ్య,శామనపల్లి బ్రహ్మం కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ టౌన్ : సందీప్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలు



తిర్యాణి : గుడిపేట్‌లో జై తెలంగాణ అంటూ నినదిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



ఆసిఫాబాద్ టౌన్ : ఎన్‌జీవోస్ కాలనీలో కోవలక్ష్మిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటు అభ్యర్థిస్తున్న మైనార్టీ నాయకులు